# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..


చెన్నారావుపేట: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- ప్రతిపక్ష నేతలను ఆకర్షిస్తున్న సంక్షేమ పథకాలు
- సీఎం కేసీఆర్ పాలనకు జేజేలు పలుకుతున్న ప్రజలు
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నర్సంపేట, అక్టోబర్ 25: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నర్సంపేట ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఇటీవల సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సుముఖత చూపుతూ కాంగ్రెస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతిపక్ష నేతలను విశేషంగా ఆకర్షితున్నట్లు చెప్పారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని కొనియాడారు. కేసీఆర్ బీమా పథకం ప్రతి ఇంటికీ ధీమా కల్పించేలా ఉందన్నారు. అన్నపూర్ణ పథకంలో తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లు గుర్తుచేశారు. తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నర్సంపేటలో కొనసాగుతున్న అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

**అభివృద్ధికి మారు పేరు బీఆర్ఎస్..**

చెన్నారావుపేట: రాష్ట్రంలో అభివృద్ధికి మారు పేరు బీఆర్ఎస్ సర్కారు అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాపయ్యపేటకు చెందిన కురుమ సంఘం పెద్దలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో బీరన్నగుడి నిర్మాణానికి రూ. 50 లక్షల నిధుల మంజూరుకు కృషి చేసినందకు సంఘం పెద్దలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని అవుసులతండా, కందిగడ్డతండాకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. నియోజకవర్గంలో సంక్షేమంతోపాటు అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల్లో నాయకులు, కార్యకర్తలు కాళీ అవుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తిరుగులేని ఆధిక్యాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్న పెద్ది నాయకత్వాన్ని విశ్వసిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, సర్పంచ్‌లు, పార్టీ గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కురుమ సంఘం అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ మాటలను నమ్మొద్దు: పెద్ది**

నల్లబెల్లి: కాంగ్రెస్ నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. బోల్లోనిపల్లెలోని కాకిపడగల సామాజికవర్గానికి చెందిన 40 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఎంతో చైతన్యవంతులని, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో నీళ్లు లేక ఒక్క పంట కష్టంగా ఉండేదన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గోదావరి జలాలను తీసుకురావడంతో రైతులు రెండు పంటలు పండిస్తున్నారని వివరించారు. నాడు ఆకలితో అలమటించిన తెలంగాణ నేడు ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే స్థాయికి ఎదగడం గర్వించదగిన విషయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, పార్టీ మాజీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కే కోటిలింగాచారి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సాంబరాజు, రవి కుమార్, భీమయ్య, సారయ్య, రాజు, మునేశ్, శ్రీనివాస్‌తోపాటు మరికొందరు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..!**

దుగ్గొండి: మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున జడ్పీటీసీగా పోటీ చేసిన బీసీ నేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వలస రామ్మూర్తి బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఈ పరిణామంతో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు మారుతాయని, హస్తం శేణులు అయోమయంలో పడ్డారన్నారు. నాయకులు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ వంటి స్థిర నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నారని చెప్పారు. నర్సంపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ దొంతి మాధవరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్న రామ్మూర్తి బీఆర్ఎస్‌లో చేరడంతో మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలకు నిరాశే మిగిలిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ దళం బలపడుతుందని, రానున్న ఎన్నికల్లో తమ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వరావు, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో పోటీపడడం ఎవరితరమూ కాదు

- గత పాలకులు నియోజకవర్గాన్ని ఏనాడూ పట్టించుకోలేదు
- 'తూర్పు'ను అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తున్నాం
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్ చేరిన కాంగ్రెస్ 34, 36వ డివిజన్ అధ్యక్షులు

కాశీబుగ్గ, అక్టోబర్ 25: రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌తో పోటీపడడం ఏ పార్టీకీ సాధ్యం కాదని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష నేతలు గులాబీ కండువాలు కప్పుకుంటున్నారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 34, 36వ డివిజన్ల అధ్యక్షులు పరిమల్ల భిక్షపతి, ఎస్కె సోహెల్ ఓసిటీలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే నరేందర్ తూర్పు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌ను వీడినట్లు తెలిపారు. గత పాలకులు వరంగల్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను అడ్డుపెట్టుకొని వారు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందారే తప్ప.. ఏనాడు నియోజకవర్గం మంచి కోరలేదని విమర్శించారు. వరంగల్ తూర్పు ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తిగా నన్నపునేని ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే నన్నపునేని మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తూర్పును అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా పని చేసిన నాయకులే బీఆర్ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత న్యాయం కల్పిస్తామని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రవీణ్, పుర్కాన్, నాయకులు శ్రీనివాస్, షర్పోద్దీన్, సురేశ్, యాకయ్య, గుల్బర్, అక్బర్, సురేశ్, రాంకీ, లడ్డూ పాల్గొన్నారు.

**సొంత గూటికి బత్తుల కుమార్**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు బత్తుల కుమార్ సొంతగూడికి చేరారు. ఈ సందర్భంగా కుమార్‌కు ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి కుమార్ సొంతగూటికి చేరడం సంతోషంగా ఉందని నన్నపునేని అన్నారు. కార్యక్రమంలో సాగర్, రాంకీయాదవ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ..

**దివ్యాంగుడి జన చైతన్యయాత్ర**

పోచమ్మమైదాన్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కారే కావాలి.. సారే రావాలి..! అనే నినాదంతో బైక్‌పై జన చైతన్యయాత్ర నిర్వహిస్తున్న కేసీఆర్ వీరాభిమాని మహేశ్ (దివ్యాంగుడు) బుధవారం వరంగల్‌కు చేరుకున్నాడు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను బైక్‌పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నాడు. ఇందులో భాగంగా శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసి తన బైక్ యాత్ర గురించి వివరించాడు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని నన్నపునేనికి అందించాడు. వరంగల్ తూర్పు నియోజకవర్గ వ్యాప్తంగా తన ప్రచారం కొనసాగుతుందని మహేశ్ స్పష్టం చేశాడు. ఈ సందర్భంగా బైక్‌మహేశ్‌ను ఎమ్మెల్యే నరేందర్ అభినందించారు.


ఎమ్మెల్యేకు కరపత్రం అందజేస్తున్న మహేశ్

# లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, చిత్రంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

- వర్ధన్నపేటలో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- పకడ్బందీగా సభా ఏర్పాట్లు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

మడికొండ, అక్టోబర్ 25: గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని భట్టుపల్లి శివారులో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు వర్ధన్నపేట నియోజవర్గంలోని సుమారు లక్ష మంది హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన సభాస్థలిలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సబ్బండ వర్గాల కోసం అభివృద్ధితోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రజలు, లబ్ధిదారులు, యువతీ యువకులు, పార్టీ శ్రేణులు తరలివస్తున్నట్లు చెప్పారు.

**పార్కింగ్ పనులు పూర్తి**

సభాస్థలానికి రెండు దిక్కుల పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్ పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే అరూరి వెల్లడించారు. ఎక్కడ కూడా అవాంతరాలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పదేళ్లలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని చాలా అభివృద్ధి చేశానని, గతంలో భారీ మెజారిటీ ఇచ్చిన కార్యకర్తలు, ప్రజలకు ఈ సందర్భంగా అరూరి ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, తాగు, సాగునీటి కష్టాలను సీఎం కేసీఆర్ తీర్చారన్నారు. ప్రతిపక్ష నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాయని, నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడినే ప్రజలు నమ్ముతారని హితవు పలికారు. కరోనా కష్టకాలంలో, వరదల సమయంలో అన్ని రకాలుగా ప్రజలను ఆదుకున్న తనను మరోసారి ఆశీర్వదిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, నాయకులు కర్ర హరీశ్‌రెడ్డి, పోలెపల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దుష్యంత్‌రెడ్డి

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 25: క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం సర్వాపురంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నర్సంపేట డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం దుష్యంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాయకులు చరణ్, రాజు, రమేశ్, విక్రం పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Kusa Madhavi S/o Kusa Sathish Resident of H.No. 2-94, Bhurhanpally, Rayaparthy, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 03 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The Exisisting RCC Roof house with open place property bearing GP H.No. 3-56/1 and Assesment No. 457, admeasuring 357.00 Sq.yds equivalent to 298.00 Sq.mts, situated at Burhanpally Village & GP, Rayaparthy Mandal, Warangal District, within the limits of Grampanchayath Burhanpally, within the jurisdiciton of Sub-Registrar, Wardhannapet and within the following boundaries: East: House of Yarra Raju, West: House of Kusa Vijender, North: Open Place of Kusa Sathish, South: Kolanpalle to Kondur 12'-0" C.C Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117